


నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
ఆదివారం | 11 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10






# ఆరు గ్యారంటీలకు జై

- ఆరు గ్యారంటీలకు రూ. 53.196 కోట్లు
- నీటిపారుదల శాఖకు రూ. 28.024 కోట్లు
- ఐటీ శాఖకు రూ. 774 కోట్లు
- పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు
- వ్యవసాయానికి రూ. 19.746 కోట్లు
- విద్యా రంగానికి రూ. 21,389 కోట్లు
- వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు
- ఎస్సీ సంక్షేమ శాఖకు రూ. 21,874 కోట్లు



**ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్**

**ప్రతి సెగ్మంట్‌కు 3500 ఇందిరమ్మ ఇండ్లు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయిలో కాకుండా ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ ను రూ పొందించింది. ఆరు గ్యారంటీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి ఉద్వేగ ప్రసంగం చేశారు. పోరాటాలతో మిగతా 2లో..

- బీసీ సంక్షేమ శాఖకు రూ. 8000 కోట్లు
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ. 2,262 కోట్లు

## జాతరలో అధికారులు అందుబాటులో ఉండాలి

పూజారులతో కలిసి చిలుకలగుట్ట పరిశీలన

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో

## ఈవీఎంల ఎఫ్ఎల్సీ రికార్డులను పరిశీలన

కొనసాగుతున్న ఫస్ట్ లెవల్ చెకింగ్

ఈ నెల 14లోగా ఎఫ్ఎల్సీ పూర్తి చేయాలి

జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

2 లో



# జాతరలో అధికారులు అందుబాటులో ఉండాలి

**పూజారులతో కలిసి చిలుకలగుట్ట పరిశీలన**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తాడువాయి ఫిబ్రవరి 10 మెజర్ న్యూస్ సూర్య : జాతరలో అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం మేడారంలోని ఐటిడిఏ క్యాంప్ ఆఫీస్ లో ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అధికారులు అందుబాటులో ఉండాలని జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ముఖ్యంగా మూత్రశాలలు , నీళ్ళ సౌకర్యం నిరంతరం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిలకల గుట్టను సందర్శించారు.జాతర సమయంలో చిలకల గుట్ట పరిసర ప్రాంతాలలో రద్దీ , అమ్మవారిని తీసుకువచ్చే సమయంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు డి ఈ సతీష్,దేవాదాయ శాఖ అధికారి రాజేందర్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ , పూజారులు సంఘం అధ్యక్షుడు జగ్గారావు , స్థానిక ఎమ్మార్వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల ఎఫ్ఎల్సి రికార్డులను పరిశీలన

**కొనసాగుతున్న ఫస్ట్ లెవల్ చెకింగ్**

**ఈ నెల 14లోగా ఎఫ్ఎల్సి పూర్తి చేయాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య**



జనగామ అర్బన్ , ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ : ఈనెల 14 లోగా ఎఫ్ఎల్సి పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహె చ్ శివలింగయ్య తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివా రం ఈవీఎంల ఎఫ్ఎల్సి రికార్డులను వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య పరిశీలించారు. తనిఖీ ప్రక్రియ వివరా లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీ లిం చిసాంకేతిక నిపుణులకు పలు సూచనలు చేశారు. పార్లెమెంట్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎల క్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్ లో ఈవీఎం యంత్రాల ప్రక్రి య 6వ రోజు కొన సాగింది. మొదటి తనిఖీ లో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు జై

మొదటి పేజీ తరువాయి..

సాధించిన తెలంగాణ ఆగం కావొద్దని ప్రజలు తమకు అధికారం కట్టబెట్టార న్నారు. ప్రాజెక్టో అవినీతి జరిగిందని నిధులు, నియామకాల్లో పొరపాట్లను సరిదిద్దు తున్నట్లు చెప్పారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను ప్రకటించామని ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను శాసన సభ లో డిప్యూటి సీఎం , ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, మండలిలో మంత్రి శ్రీధరబాబు ప్రవేశ పెట్టారు.

### విద్యకు ప్రాధాన్యం

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటి సీఎం భట్టి తెలిపారు. దీని వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యా ప్రమాణాలు మెరుగు పరనున్నాయి. కార్పొరేట్ స్థాయి విద్య అందనుంది. ఇందు కోసం బడ్జెట్లో 500 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధులను సరైన సమయంలో విడుదల చేయకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు తమ చదువు పూర్తి అయి కూడా ఉత్తీర్ణత సర్టిఫికెట్లు పొంద లేక విలువైన అవకాశాలు చేజార్చుకున్నారు. ఫీజు రిఎంబర్స్మెంట్ తో పాటు ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ బాలబాలికలకు ప్రస్తుత స్కాలర్ షిప్ లను సకాలంలో అందిం చేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

### మెగా డీఎస్సీ....

త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 15వేల కాని స్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి నియామక పత్రాలు అందచేస్తామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పారు.

### సెగ్మెంట్కు 3500 ఇందిరమ్మ ఇండ్లు ...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇళ్లు లేని వారికి కాంగ్రెస్ సర్కారు తీపి కబురు చెప్పింది. ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం , స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణా నికి రూ. 5లక్షల సాయం అందించడానికి అవసరమైన కార్యాచరణ మొదలు పెడుతున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3వేల 500 చొప్పున మంజూరు చేస్తామని భట్టి ప్రకటించారు.

### కౌలు రైతుకు భీమా...

కౌలు రైతులకు ఎకరానికి పెట్టుబడి సాయం కింద రూ. 15వేల ఆర్థిక సహాయంతో పాటు బీమా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. అమలుకు సంబంధిం చిన విధి విధానాలను తయారు చేస్తామని ఆయన వివరించారు.

# వసతులు కల్పించాలని ప్రిన్సిపాల్కు వినతి



హనుమకొండ టౌన్ ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య: సుబేదారిలో ని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు వసతులు కల్పించాలని కళాశాల అనుబంధంగా హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాలిని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య కు వైస్ ప్రిన్సిపాల్ హనుమంతులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆరట్స్ అండ్ సైన్స్ పూర్వ విద్యార్థి భరత్ మాట్లాడుతూ ఈ కళాశాల 97 సంవత్సరాలు పూర్తి అవుతుందని ఎంతో గొప్ప చరిత్ర ఉన్న కళాశాల పీవీ నరసింహారావు , ప్రజా కవి కాళోజి ,ప్రొఫెసర్ జయశంకర్ సార్ లాంటి ఎందరో మేధావులు ఇక్కడి నుండి వచ్చినవారేననిఇది అంతా ఒకప్పటి చరిత్ర ,కానీ ప్రస్తుతం కళాశాల సమస్యల నిలయంగా మారింద ని ,హాస్టల్ వసతి లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్నారు ప్రైవేటు హాస్టల్లో , కిరాయి ఉంటూ చదువుకోవడం విద్యార్థులకు తీవ్ర ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని ,ఆర్థిక భారాన్ని మోయలేక చాలామంది విద్యార్థులు డ్రాప్అవుట్ లు అవుతున్నారు అని. ఇకనైనా కాలేజీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా విద్యార్థుల అందరికీ హాస్టల్ వసతి కల్పించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పరమేష్, గైక్వాడ్ నగేష్, శ్రీకాంత్, కావేరి, సంధ్య, అక్షిత, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి సర్వేను తనిఖీ చేసిన డిఈ



కేసముద్రం,ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించేందుకు విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరించడానికి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.సర్వే కార్యక్రమాన్ని కేసముద్రం మండల కేంద్రంలో శనివారం డిఈ విజయ్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలనలో గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్తు పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బందికి విద్యుత్ సర్వీసు నెంబర్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, ప్రజా పాలన దరఖాస్తు రసీదు చూపించి వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజు , సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జయంత్ కుమార్ పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో జిల్లా ద్వితీయ బహుమతి పొందిన ఉప్పరపల్లి విద్యార్థిని



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని అనుమాండ్ల భార్గవి గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు సహకారంతో తయారుచేసిన ఇన్నోవేటివ్ మల్టీపర్పస్ అడ్జస్టబుల్ టేబుల్ వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ద్వితీయ బహుమతి పొందినట్లు డి ఈ ఓ కె. వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ ప్రకటించారని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు, విద్యార్థి అనుమాండ్ల భార్గవికి అభినందనలు తెలిపారు. వీరిద్దరికి రీజినల్ సైన్స్ సెంటర్ హనుమకొండలో డిఈఓ వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, వరంగల్ రీజినల్ సైన్స్ సెంటర్ అధికారుల చేతులమీదుగా ఈ నెల 12వ తేదీన ప్రశంసా పత్రం, బహుమతి ప్రధానం జరగనుందని తెలిపారు.ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి కాసాని కీర్తి ప్రసన్న గైడ్ టీచర్ కె.మాధవి సహకారంతో గత నెలలో జాతీయస్థాయి వీర్ గాథా విజేతగా నిలిచి కేంద్ర మంత్రుల చేత సన్మానం పొంది రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్నదని మరొక విద్యార్థి అందె స్పందన గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రమణారావు, ఉమారాణి, మోహన్ రావు, సుందర్ ల సహకారంతో జిల్లా స్థాయి ప్రథమ స్థానం పొంది ఇన్స్పైర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని ప్రస్తుతం అనుమాండ్ల భార్గవి జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో ద్వితీయ స్థానం పొందడం ప్రశంసనీయమన్నారు. గత నెల చెకుముకి సైన్స్ ప్రతిభా పాటవ పోటీలలో విద్యార్థులు సిద్ధార్థ, సాత్విక్, నాగరాజు ప్రథమ స్థానం, స్పెల్ విజార్డ్ పోటీలలో గైడ్ టీచర్ కె.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి కె. శ్రీజ ఎంపికయ్యారన్నారు. విద్యార్థులు మున్ముందు మరింతగా రాష్ట్ర ,జాతీయ స్థాయి అన్ని రకాల పోటీలలో టీచర్ల సహకారంతో పాల్గొనాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఎన్సీఈఆర్టీ వారు రాష్ట్ర విద్యాశాఖ సహకారంతో రాష్ట్రీయ బాల వికాస్ ప్రదర్శిని (ఆర్ బి వి పి) జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయి వరకు సైన్స్ ఫేర్ నిర్వహిస్తుందని వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో జిల్లా ద్వితీయ స్థానం పొందడం ఆనందకరంగా ఉందని గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు, విద్యార్థి అనుమాండ్ల భార్గవి తెలిపారు. ఈ వినూత్న బహుళ ఉపయోగాల టేబుల్ ఎగ్జిబిట్ తయారీకి సీనియర్ ఉపాధ్యాయులు పర్వత రమణారావు, జన్నపురెడ్డి ఉమారాణి, కల్వచర్ల మోహన్ రావు సహకరించారని తెలిపారు. కేవలం రూ. 350 ఖర్చుతో బహుళ సదుపాయాలు కలిగిన వినూత్నమైన టేబుల్ ను రూపొందించామని పిల్లల నుండి పెద్దల వరకు అన్ని రకాల వయసు వారికి సౌకర్యవంతంగా ఉంటుందని ఈ టేబుల్ పైన చదరంగం లాంటి క్రీడలు ఆడుకోవచ్చని డైనింగ్ టేబుల్ లాగా ఉపయోగించు కోవచ్చని సులభంగా ఎక్కడికైనా తీసుకెళ్ల వచ్చని వివిధ రకాల ఎత్తులకు తగిన విధంగా సులభంగా అమర్చుకోవచ్చని బాలాజీ రావు తెలిపారు. విద్యార్థి అనుమాండ్ల భార్గవి మాట్లాడుతూ అన్ని రకాల పనులకు ఒకే టేబుల్ తయారు చేస్తే ఏ విధంగా ఉంటుందనే ఆలోచనను ఉపాధ్యాయులకు చెప్పానన్నారు.వారి సహకారంతో మరిన్ని ఆవిష్కరణలకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, కె.సంతోష్ కుమార్, ఉదయ్ కుమార్, వి.మమత, సిహెచ్ మాధవి, కె.మాధవి, జి. సుందర్, టి.మురళి, పిఈటి రవీందర్, కె.మోహన్ రావు, ఓ.కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డిఈ మధుసూదన్, ఏఈ పాండు



నర్సింహులపేట,ఫిబ్రవరి10సూర్య మేజర్ న్యూస్.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రుర్ ఎన్పీడీసీఎల్ డీఈ మధుసూదన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గృహజ్యోతి పథకంలో నమోదు చేస్తున్న వివరాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకానికి కావాల్సిన పత్రాలు ఇంటి కరెంట్ బిల్లు నెంబర్,తెల్ల రేషన్ కార్డు నెంబర్,ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్,ప్రజాపాలన దరఖాస్తు నెంబర్ ను ఆ యొక్క ఇంటి కరెంట్ మీటర్ దగ్గర ఉంచితే మా యొక్క విద్యుత్ సిబ్బంది నమోదు చేసుకుంటారని ఆయన తెలిపారు. యజమాని మరణించినచో అట్టి కుటుంబంలో ఎవరిదైనా దరఖాస్తు ఇవ్వవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యుత్ అధికారి పాండు నాయక్, లైన్ మెన్ మంగీలాల్,లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపురం సొసైటీ చైర్మన్‌గా కుమార్ యాదవ్

### ఏకగ్రీవంగా జరిగిన ఎన్నిక

### నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా సహకార అధికారి శైలజ



గణపురం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం సొసైటీ అధ్యక్షులుగా కన్నబోయిన కుమార్ యాదవ్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా సహకార అధికారి శైలజ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా సొసైటీ డైరెక్టర్ లు మెజారిటీగా కుమార్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతవారం బిఆర్ఎస్ కు చెందిన పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి పై అవిశ్వాసం నెగ్గడంతో శుక్రవారం అధ్యక్ష ఎన్నిక కోసం సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ కోరం లేకపోవడంతో శనివారానికి వాయిదా వేశారు. శనివారం మెజార్టీ డైరెక్టర్లందరూ హాజరు కావడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. గతంలో సొసైటీ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఉండగా అవిశ్వాసంతో ప్రస్తుతం కాంగ్రెస్ సొసైటీ పీఠాన్ని దక్కించుకుంది. కుమార్ యాదవ్ ఎన్నిక పట్ల కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లు గుర్రం సురేష్ గౌడ్, ధరం సోత్ రామ్ సింగ్, రామంచ చంద్రయ్య, గడ్డం సుమలత, నల్లాని సమ్మారావ్, తూర్పునూరి రమేష్ గౌడ్, దుగ్యాల సుధాకర్ రావు, నామాల రమేష్, పూజారి రాజేందర్ గౌడ్, ఆవుల రాజమ్మ, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ , విడిదినేని అశోక్, చెల్పూర్ సొసైటీ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డి, ఎండి చోటే మియా, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, సుంకరి సుధాకర్ రెడ్డి, రామేశ్వరరావు ఉపేందర్ రావు, తాళ్లపల్లి భాస్కరరావు, ముత్యాల రాజయ్య మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## పాపయ్యపేటలో ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శన



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్, డిఎంఅండ్ హెచ్ ఓ, డ్యాప్కో వైఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సహాయ సహకారముతో తోటి కళా రంజని సందీప్ కళాబృందం ద్వారా పాపయ్యపేట బస్టాండ్ సెంటర్ లో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పై కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాధి నాలుగు కారణాల ద్వారా వస్తుందని రక్షణ లేని సెక్స్, కలుశితమైన రక్తమార్పిడి, కలుషితమైన సూదులు చిరంజీలు, తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భంధాలిస్తే పుట్టపోయే బిడ్డకు వస్తుందన్నారు. హెచ్ఐవి అంటువ్యాధి కాదని ఈ నాలుగు కారణాల వల్ల మాత్రమే వస్తుందన్నారు.సుఖ వ్యాధులు ఉన్నోళ్లకు హెచ్ఐవి వ్యాధి వచ్చే అవకాశం పది రెట్లు ఎక్కువగా ఉంటుందని సుఖ వ్యాధులు ఉన్నోళ్లు డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలన్నారు. హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని యువకులు దీని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దాలుస్తే పుట్టబోయే బిడ్డను కాపాడడానికి ఏమిరేపిన్ అనే మందు ద్వారా పుట్టబోయే బిడ్డను కాపాడవచ్చని కనుక గర్భం దాల్చిన ప్రతి తల్లి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను హింసించకుండా ప్రేమ ఆప్యాయతలు చూపిస్తే వారు ఎక్కువ కాలం జీవించడానికి అవకాశముందన్నారు. కళాకారులు,పాటలు, పల్లె సుద్దుల ద్వారా నాటకాల ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాప్కో డిపిఎం స్వప్న మాధురి, వైఆర్ జి కేర్ డిఆర్పి జ్యోతి, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, లింక్ వర్కర్స్ వీరన్న, లింగన్న, కవిత, కళాకారులు పోలెపాక సందీప్, కరుణాకర్, శంకర్, రజిని, వెన్నెల, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మరిపెడ,ఫిబ్రవరి 10,మేజర్ న్యూస్(సూర్య):స్కూల్ బస్సు బైకు ఎదురుగా ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహానపురం గ్రామ శివారు జాతీయ రహదారి 365 పై శనివారం తెల్లవారుజామున జరిగింది.స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన బాధవత్ శంకర్ తానంచర్ల నుంచి బురహాన్ పురం వైపునకు వస్తున్నాడు.అదే సమయంలో మరిపెడ మరిపెడలోని ఒక ప్రైవేటు స్కూలుకు చెందిన బస్సు విద్యార్థులను తీసుకొని తానంచర్ల వైపునకు వెళ్తున్న క్రమంలో బురహాన్ పురం శివారులో శంకర్ బైకు నేరుగా స్కూల్ బస్సు కు వచ్చి ఢీకొనడంతో ప్రమాదవశాత్తు శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా మృతుడు అతివేగంగా వచ్చి బస్సును ఢీ కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక దర్యాప్తు చేశారు

## విద్యుత్ ఏఈ ప్రమోద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గృహలక్ష్మి వివరాల సేకరణ



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ గ్యారెంటీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్ ఆధ్వర్యంలో మండల విద్యుత్ సిబ్బంది విద్యుత్ వినియోగదరుల నుండి ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రేషన్ కార్డ్, ఆధార్ కార్డుతో విద్యుత్ కనెక్షన్ కు అనుసంధానం చేస్తున్నారు. ఏఈ ప్రమోద్ ఆయా గ్రామల్లో వివరాలు సేకరిస్తున్న సిబ్బందిని ఆకస్మిక తనిఖీలు చేసి మండలంలో గృహలక్ష్మికి సంబంధించిన వివరాలను త్వరిత్వగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## కాటారం (గారేపల్లి) సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం ?

### కాంగ్రెస్ పార్టీలో చేరనున్న బిఆర్ఎస్ సొసైటీ డైరెక్టర్లు

కాటారం, ఫిబ్రవరి 10, మేజర్ సూర్యా న్యూస్: కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పై బిఆర్ ఎస్ పార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ముగ్గురు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ చెందినవారు ఉండగా, 7 మంది డైరెక్టర్లు బిఆర్ ఎస్ పార్టీ వారు ఉన్నారు. కాటారం మండలంలో మొదటి నుండి కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. టిఆర్ఎస్ నుండి చల్ల నారాయణరెడ్డి డైరెక్టర్ గా ప్రతిష్టాత్మకంగా తీసుకొని వ్యయ ప్రయాసలకు లోనై రాజకీయ పోటీని ఎదుర్కొని డైరెక్టర్గా ఎన్నికయ్యారు. చైర్మన్గా ఎన్నికైనందుకు టిఆర్ఎస్ నుండి చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి వేమునూరి ప్రభాకర్ రెడ్డి తీవ్ర పోటిబడ్డారు. బుధవారం మొత్తం పదిమంది డైరెక్టర్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను కలిసేందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు వెళ్ళినట్లు సూర్య పత్రికకు కొంతమంది డైరెక్టర్లు సమాచారం తెలిపారు .సోమవారం అవిశ్వాసం పై నోటీసు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం ఇచ్చారు.

## పెద్ది జన్మదినోత్సవం సందర్భంగా ఆడియో పాట ఆవిష్కరణ



దేవరుప్పుల ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు తోటకూరి మహేష్, చిలుకూరి ఉమేష్, కారుపోతుల సురేష్ లు పెద్ది జన్మదినోత్సవం సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి జన్మదిన కానుకగా ఆడియో పాట రచించి ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ నా మీద ఉన్న అభిమానంతో నా జన్మదినం సందర్భంగా నాపై ఆడియో పాట రచించి నా చేతుల మీదుగానే ఆవిష్కరణ చేయించిన కాంగ్రెస్ యువజన నాయకులను అభినందిస్తూ వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి

# పని రోజులను 200కు పెంచాలి

### మున్సిపాలిటీలలో కేరళ తరహాలో ఉపాధి పనులు చేపట్టాలి

### జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న

మరిపెడ,ఫిబ్రవరి 10,మేజర్ న్యూస్(సూర్య):ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 కు పెంచారని వారికి రోజు కనీస వేతనం రూ.600 ఇవాళ అన్నారు. మున్సిపాలిటీలలో కేరళ తరహాలో ఉపాధి పనులు చేపట్టి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం రాజన్న మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఒక పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందని ఆక్స్ఫర్మ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన మగ్గిపోతున్నారు 2024 ఏప్రిల్ లో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కేంద్రంలో మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు దేశంలో ఎన్ని లేనివిధంగా నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని ధరలను అరికట్టి ఆహార వస్తువులు నిత్యవసర సరుకులు పై జిఎస్టి ఉపసంహరించుకోవాలని అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని




దళిత గిరిజన మైనార్టీ మహిళ లపై జరుగుతున్న దారులను అరికట్టాలని ధనవంతులపై పన్ను విధించాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో వ్యవసాయ కార్మికులు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఊరుగొండ వెంకన్న ,కత్తుల మహేష్, కత్తుల ఎల్లమ్మ ,అలవాల చంద్రయ్య, మంగమ్మ, హేమలత, శోభ, లక్ష్మి కలమ్మ ,వెంకన్న ,శాంతి ,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఆన్ లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా పంచాయతీ అధికారి కల్పన

### మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్యాస్ ఆన్ లైన్ ప్రక్రియను గ్రామాల్లో వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కల్పన, చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణలు అన్నారు. శనివారం మండలంలోని చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లి, అమీనాబాద్, ఖాదర్ పేట గ్రామాలలో నిర్వహిస్తున్న గ్యాస్ ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో లబ్దిదారులు ఆరు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో భాగంగా గ్యాస్ ను వినియోగిస్తున్న





వినియోగదారులు గ్యాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. వినియోగదారులు గ్యాస్ నెంబర్లను సక్రమంగా వేశారా.. లేదా... అని ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకుంటూ ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ వినియోగదారులు తాము వినియోగిస్తున్న గ్యాస్ కు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సూచించారు. ఈ ప్రక్రియను గ్రామాలలో వేగవంతం చేసి పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో ఈగల భారతి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఉప్పరపల్లి పశువైద్యాధికారిని రాధిక, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, రాజు, షకీల్ అహ్మద్, సురేష్, వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సైన్స్ పోటీలలో బాలికల హవా

మహాదేవపూర్. ఫిబ్రవరి 10.మేజర్ న్యూస్ సూర్య: మండల స్థాయి సైన్స్ పోటీలల్లో మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థుల హవా కొనగించారు. జాతీయ సైన్స్ దినోత్సవం ఈ నెల28 జరిగే సంబరాలలో భాగంగా తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి పర్యావరణ పరిరక్షణ మరియు శిక్షణ పరిశోధన కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ లోని జిల్లాపరిషత్ పాఠశాలలో శనివారం నాడు ఈ పోటీలు నిర్వహించారు. సుస్థిర భవిష్యత్తు కోసం సైన్స్ మరియు భవిషత్ అంశం పై ఉప అంశాలలో పెయింటింగ్,కవిత్వం.పాటలు పాడుట. ఉపన్యాస పోటీలు మండల స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి మడ్కా మధు ఆధ్వర్యంలో నాడు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ మరియు కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో మొదటి స్థానం సాధించారు.పేంటింగ్ లో మట్టి పావని, ఉపన్యాసం లో ఏ విగ్నేశ్వర్ కవిత్వంలో సాయి కార్తీక్ పాటలల్లో పెద్ది ఐశ్వర్య మొదటి స్థానం సాధించారు.విజేతలకు పలు పాఠశాల



ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి జిల్లా పరిషత్. సత్యం, ఉర్దూ మీడియం పాఠశాల ప్రకాష్ బాబు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మనా తిరుపతి బొల్లం సతీష్. పద్మ సారంగపని ,కళ్యాణి ,సీత రమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానం



## జడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ సావిత్రి

దేవరుప్పుల ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండలంలోని 32 గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన సందర్భంగా శనివారం మండల ప్రజా పరుషత్ కార్యాలయంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటిసి పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి సర్పంచ్ లకు శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికగా మెమొంటో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ లు గ్రామాల్లో అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషించారని బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సహకారంతో గ్రామాల్లో అత్యధిక నిధులు మంజూరు చేయించి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీలు, వైకుంఠధామాలు, సెక్రియేషన్ సెట్స్, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, జీపి ట్రాక్టర్, ట్రాలీలు, హెడ్మాస్ లైట్లు, మొక్కల పెంపకం, సీసీ రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ ఇంటి ఇంటి కి సురక్షిత తాగునీరు, ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేయించిన ఘనత సర్పంచ్ లకే దక్కుతుందని వారు గ్రామాలకు చేసిన సేవలను గుర్తుచేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి ఎంపీటీసీ లు గూగులోత్ ఆశా జోతి భగవాన్ బానోత్ యాకు నాయక్ కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి డైరెక్టర్ కూతాటి నరసింహులు మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చింత రవి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ మండల పార్టీ అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు ఏల సుందర్ బీసీ సెల్ అధ్యక్షులు మేకల సంపత్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య కొండాజి రైఫిల్ రెడ్డి దుబ్బాక రత్నాకర్ రెడ్డి వంగ వెంకటేశ్వర్లు సతీష్ ఆంజనేయులు వీరన్న నాయక్ తిరుమలేష్ యువజన నాయకులు వంగ అర్జున్ కోనేటి నర్సయ్య తోటకూరి కిష్టయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ జనగాం సంతోష్ మూడ రవి సంతోష్ తీగల సత్య నారాయణ లాకావత్ లాలు బస్వ వెంకన్న బండి నరసింహులు బిల్లా యాదవ రెడ్డి జరుపుల బాలు నాయక్ కున్సోత్ మధుసూదన్ యువజన నాయకులు పరశురాములు సోమన్న శ్రీకాంత్ రాజు రమేష్ మధు శేఖర్ పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి: కంచ వెంకన్న

కేసముద్రం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల తహసీల్దార్ కార్యాల యంలో ఆర్ఐ సౌందర్య కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ..రైలు,రోడ్డు మార్గాలు కలిగి ఉన్న కేసముద్రం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని అన్నారు. విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తేవడంలో భాగంగానే వినతి పత్రం అందజేసిన ట్లు కంచ వెంకన్న తెలిపారు. కళాశాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన దశలవారీగా ఆందోళన చేపడుతామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్ ,ఏకలవ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



కేసముద్రం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పీక్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని బోడగుట్ట తండాలో శనివారం జరిగిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భాగ్య నాయక్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు మౌనిక, రాజు లను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, బానోత్ వెంకన్న, సర్పంచ్ శీను, భూక్య వెంకన్న తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంను అందించాలి

### చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంను అందించాలని చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనంను అందించాలని అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలని తెలిపారు. అలాగే పాఠశాలల్లో మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అన్ని హైస్కూల్లలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు.విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వారి పాఠశాలల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచే విధంగా కృషి చేయాలన్నారు. అందరూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతిరోజు సమయపాలన పాటించాలన్నారు. మండలంలో డెప్యూటేషన్ ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకుని పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం ను పెంచాలని మధ్యాహ్న భోజన బిల్లులపై వివరాల ను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులను సకాలంలో అందించాలి అని తెలిపారు. రాబోయే వార్షిక పరీక్షలకు అందరూ విద్యార్థులను సంసిద్ధం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలల సమస్యలను తెలుపుతూ ప్రతి పాఠశాలలో స్కావెంజర్ ను నియమించాలని ఎంపిపి ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి, మండల విద్యాశాఖాధికారిని వి.రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ బి.సరళ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, ప్రభాకర్ రావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సలీమ్, జయ, రవీందర్ ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, కొమురయ్య, ఇంద్రయ్య, సురేందర్, రమేష్, కుమారస్వామి, ఇంద్రసేనారెడ్డి, హమీద బాను, పవన కుమారి, హేళన్ దేవా కుమారి, నర్సయ్య, శ్రీనివాస్, రవి, ఆంజనేయులు, ఎంఆర్సి సిబ్బంది అశోక్, యాదగిరి, సీఆర్పీ లు సంపత్, బాలు, హేమలత, తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులకు జీవనాధారాలు చెరువులు

### చెరువు గట్లపై కోళ్ల ఈకలు, మృత కళేబరాలను,వేయకూడదు

### ఇనుగుర్తి మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు లింగాల వీరన్న

ఇనుగుర్తి ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇనుగుర్తి మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు లింగాల వీరన్న మాట్లాడుతూ.. ఇనుగుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో ఉన్నటువంటి బెడు చెరువు కలదు. ఈ బెడు చెరువు మంచి నీరుకు నిలువు చేయు ప్రదేశం. మత్స్యకారులు చెరువు మీద ఆధారపడి జీవనం కొనసాగించేవారు ఉన్నారు. అదేవిధంగా వ్యవసాయ పంట పొలాలకు నీరుందిస్తున్నటువంటి చెరువు. అలాంటి చెరువు గట్ల మీద కోళ్ల షాపు యజమాన్యులు మరియు కొంతమంది గ్రామ ప్రజలు కోళ్ల ఈకలు, మృత కళభేరాలు, వ్యర్థ పదార్థాలు, అదేవిధంగా మెట్ల పైన గాజు సీసాలు, పడవేసి నీరును కలుషితం చేయడానికి దోహదపడుతున్నారు. కావున చెరువులు గ్రామాలకు కల్పతరువులు. వాటిని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది. కావున వ్యర్థపదార్థాలను, కుళ్లిపోయిన మృత కళేబరాలను, చెరువులో వేసి కలుషితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిది. కాబట్టి గ్రామ ప్రజలు దీనికి వ్యతిరేకంగా ఎవరైనా అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన మాదాసి రమేష్ తండ్రి మాదాసి ఎల్లస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.అతని కుటుంబానికి చెన్నారావుపేట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థికసహాయంను శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు గుర్రం బిక్షపతి, ఉపాధ్యక్షుడు రాకేష్, గౌరవ అధ్యక్షులు బండారి సత్యం వంగపండ్ల చిన్న రాజు, గౌరవ సలహాదారుడు సంపత్, సభ్యులు మధురుకోళ్ల బిక్షపతి , దుండి రంజిత్, వల్ల, సదానందం, కుసుమ మల్లయ్య, సుంకరి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వాజేడులో పర్యటించిన డిఎంఅండ్ హెచ్ఓ: అల్లం అప్పయ్య

### రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కిచెన్ కిట్స్ రగ్గులు దోమతెరలు హైజిన్ కీట్స్‌లో పంపిణీ

వాజేడు ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలం లో ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆలం అప్పయ్య పర్యటించారు. గుట్టల మీద పెనుగోలు గ్రామంలో నివసిస్తున్న పేద గిరిజన వాసులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా ఉన్న అల్లం అప్పయ్య పెనుగోలు వాసులకు కిచెన్ కిట్స్ రగ్గులు దోమతెరలు హైజీన్ కీట్స్ ను అందజేశారు .గ్రామంలోని సుమారు 52 మందికి పంపిణీ చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ ఎం సి మెంబర్ పసుపులేటి సతీష్ తెలియజేశారు .అనంతరం రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజలకు సొసైటీ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ పని చేస్తున్న సిబ్బంది యొక్క హాజరు పట్టిని పరిశీలించారు.

## సీఐ సూర్యప్రకాష్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట, ఫిబ్రవరి 10(మేజర్ న్యూస్ సూర్య):వర్ధన్నపేట సిఐ గా జి.సూర్యప్రకాష్ నూతనంగా పదవి భాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఐ సూర్యప్రకాష్ ను పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం సిఐ ని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, వర్ధన్నపేట ఎస్సీ సెల్ టౌన్ ప్రసిడెంట్ చేరుపెళ్ళి బాబు,వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కంధిక ఏళ్ళాస్వామి,వర్ధన్నపేట నియోజక వర్గ ఎస్సీ సెల్ నాయకులు దుబ్బ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ కార్మికులకు తగిన న్యాయం చేయాలి

### తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసినటిఆర్ సిపి టియు



నెల్లికుదురు ఫిబ్రవరి10 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర మోటర్ ట్రాన్స్పోర్ట్ వెహికల్ జాయింట్ యాక్షన్ కమిటీపిలుపుమేరకుఫిబ్రవరి 16న సమ్మె కొనసాగిస్తామని మండల అధ్యక్షులు సుదగానిఉపేందర్ గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కోడిచింతల రాజుకి టి ఆర్ సి పి టి యు యూనియన్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం2019 అండ్ హిట్ రన్ వన్ టుసెక్షన్ రద్దు చేయాలని,మోటార్ కార్మికులకు తగిన విధంగా న్యాయంచేయాలని,రవాణాసంక్షేమ కార్మికచట్టాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నేరండ్ల ప్రవిణ్,కోశాధికారి గుండెబోయిన అశోక్,సభ్యులు మహబూబ్ అలీ, గంధంవెంకటేష్,ఆకుల ప్రభాకర్,దోంతుల పుల్లయ్య ,సింగరం ప్రసాద్,తోట నవీన్,గంధసిరి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత పెంపుకై పారిశుద్ధ్యం మెరుగుపరచాలి



### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



నెల్లికుదురు ఫిబ్రవరి10 మేజర్ న్యూస్(సూర్య): గ్రామాలలోస్వచ్ఛత పెంపొందించుకునేందుకు పారిశుద్ధ్య మెరుగుపరచాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ అన్నారు.శనివారం మండలంలోని నరసింహుల గూడెం గ్రామంలో ఫిబ్రవరి7 నుండి15 వరకు జరిగేస్పెషల్ డ్రైవ్ లో భాగంగా అదనపుకలెక్టర్ ఆకస్మిక పర్యటన నిర్వహించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూగ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి,రిజిస్టర్లను తనిఖీ చేసామనిఅన్నారు. పల్లెదవఖానను సందర్శించితగినంత వైద్య సిబ్బంది ఉండాలని సూచించారు.గ్రామంలో తాగునీటి సమస్యలు ఉన్నాయా అనిగ్రామస్తులను ప్రశ్నించగాతాగునీరు నిరంతరం వస్తున్నాయని,పాత ట్యాంకు మరమ్మత్తులు చేయించాలని కోరడంతోత్వరలోనేచేస్తామనితెలిపారుఅంగన్వాడి కేంద్రాలనురికార్డులు పరిశీలించి ఎంఏఎం,ఎస్ఏఎం రికార్డులను ఏర్పాటు చేయాలని సూచించామని అన్నారు.ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో లెక్కలు చేయించారు.పాఠశాలలో శానిటేషన్ నిర్వహించాలని, మరుగుదొడ్లను పరిశీలించి, ప్రభుత్వ పాఠశాలలోనే సౌకర్యాలను వసతులను ప్రభుత్వం మెరుగు పరుస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కొడిచింతల రాజు,ఎంపీడీవో శేషాద్రి, ఎంపీ ఓ పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి మణిదీప్, వైద్యసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు



కేసముద్రం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు, సభ్యులు శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో స్కూల్ గేమ్స్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. క్రీడల్లో మహబూబాబాద్ జిల్లాను తెలంగాణ లో ముందజ లో నిలపాలని, తన సహాయ,సహకారాలు తప్పక ఉంటాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా సెక్రటరి ఓ.జ్యోతి, పీఈటీఏ టీ ఎస్ అధ్యక్షులు కొమ్ము రాజేందర్,షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార యదర్శి చెడిపల్లి ఐలయ్య, కె.ప్రభాకర్, తెలంగాణ సమగ్ర శిక్ష (ఆర్ట్,క్రాఫ్ట్,పీఈటీ) ఉపాధ్యాయుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండీ. నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో వార్డులలో ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంప్

### ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి సీనియర్ ఫిజీషియన్ - డాక్టర్ కుమారస్వామి

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 10,మేజర్ న్యూస్ (సూర్య): ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలిని సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ టీ.కుమారస్వామిఅన్నారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని 29,30 వ వార్డు ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ టి కుమారస్వామి రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు బిపి షుగర్ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని,మనం తీసుకునే ఆహారపు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వయస్సుతో పరిమితం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయని,రోగాల నివారణకు తగు ఎక్సర్సైజ్ చేయాలని కోరారు,కనీసం రోజుకు 45 నిమిషాల పాటు వాకింగ్ చేయాలని,అన్ని జబ్బులకు ప్రధాన కారణం బిపి,షుగర్నేని,ఆ జబ్బును గుర్తించి తగిన మందులు వాడితే జబ్బును పెరగకుండా కంట్రోల్ చేయవచ్చన్నారు,ప్రతి ఒక్కరు మద్యానికి, పొగకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ యొక్క ఉచిత హెల్త్ క్యాంపులో సుమారు 152 మంది పాల్గొని రక్త పరీక్షలు చేయించుకోగా అందులో కొత్తగా 84 మంది బీపీ షుగర్ ఉన్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయిందనీ అన్నారు,వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు,ఈ యొక్క కార్యక్రమంలో క్యాంపు నిర్వహకులు సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ డాక్టర్ కుమారస్వామి ఎంతో విలువైన సమయాన్ని తమ వార్డులల్లో కేటాయించి పేదవారికి వైద్య సదుపాయాలు అందించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు నాయకులు చీపిరి యాకయ్య,నూనె శ్రీనివాస్, బేతమల్ల విజయలక్ష్మి,వెన్నమల కిరణ్,మట్టి నరేష్ పడిశాల కుమార్,రాయికంటి సమ్మయ్య,ఎస్ డి జానీ సురేష్ హాస్పటల్ స్టాఫ్ దారా భాస్కర్ రావు, మహంకాళి శ్రీకాంత్,గండమల్ల కృష్ణ,మెడికల్ రిప్స్ తదితరులు పాల్గొన్నారు.

# 108,102 అత్యవసర వాహనాలను ఆకస్మిక తనిఖీ చేసిన



## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 10,( మేజర్ న్యూస్ సూర్య): మానవ మనుగడలో భూమి మీద ఏ ప్రమాదం,ఎటునుంచి పొంచి ఉంటుందో ఎవరు ఊహించలేమని, సగటు మనిషి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే వరకు ప్రయాణించే, రోడ్డు మార్గం మీదనే, అనుమానం ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో, జన సమూహాలా, మధ్య ఏమి ఆపద వస్తుందో, అని భయం గుప్పిట్లో బ్రతికే రోజులు ఇవి ,అలాంటి సందర్భాల్లో ఎలాంటి ప్రమాదం వచ్చిన ఆపదలో ఆదుకునే అంబులెన్స్ వస్తుంది, ఆసుపత్రికి తీసుకెళ్తుంది. అన్న గుండె నిండా వచ్చే దమ్మున్న ఆలోచనే అంబులెన్స్ లు అని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ అన్నారు. శనివారం రోజున ఏటూరునాగారం సబ్ డివిజన్ ,మంగపేట అత్యవసర వాహనాలు 108, 102 వాహనాలను జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ తో కలిషి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనికీల్లో అంబులెన్స్ లో, ఉండే ప్రజలకు అత్యవసర సమయాల్లో వినియోగించే మందులు, గ్లూకోసులు, ప్రాణవాయువు ఆక్సిజన్ అందుబాటులో ఉన్నాయి,సరైన సమయానికి వాటిని వినియోగిస్తున్నారా అని 108 సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం కాలం చెల్లిన మందులను వాడకూడదని, అంబులెన్స్ లో 24 గంటలు ఆక్సిజన్ అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలు ఆపద సమయాల్లో ఫోన్ చేసిన వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించి అవసరమైన మందులను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే వాహనాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, బాధితుల నుండి కేస్ వచ్చిన వెంటనే స్పదించాలని మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు



తరలించాలని సిబ్బందికి సూచించారు. అలాగే అమ్మఒడి102 వాహనాల పని తీరు , గర్భిణీ స్త్రీలను నెలవారీ చెకప్ ల కోసం తరలిస్తున్న విధానం, బాలింతలకు ఆసుపత్రుల నుండి వారి స్వగృహాలకు ఉచితంగా తీసుకెళ్తారని గర్భిణీ స్త్రీలు ఈ ఉచిత అమ్మఒడి సేవలు ,దానితో పాటు 108 అంబులెన్స్ సేవలు ఎల్లవేళలా వినియోగించుకోవాలని ప్రజలకు సూచనలు చేశారు. ఆ తర్వాత వాహనాల కు సంబంధించిన రికార్డులను, సిబ్బంది హాజరు ,అంబులెన్స్ పరికరాల రికార్డులను తనిఖీ చేశారు.మేడారం జాతర సమయాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చిన తక్షణమే స్పందించాలని 108 ,102 సిబ్బందిని ఆదేశించారు. ఈ తనికీల్లో జిల్లా ఆపరేషన్ మేనేజర్ తో పాటు 108 సిబ్బంది వేణుగోపాల్,రాజు కుమార్, చిరంజీవి, మధు కుమార్, 102 పైలట్ రవీందర్ ఉన్నారు.

# ఖమ్మంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలి




ఇనుగుర్తి ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్( సూర్య): విద్యారంగా సమస్యలు వాటి పరిష్కారాలు మరియు సామాజిక సమకాలీన పరిస్థితుల అవగాహన కొరకు ఖమ్మం లో ఈ నెల 11,12వ తేదీలలో నిర్వహించ తలపెట్టిన టిపిటిఎఫ్ ద్వితీయ విద్యా- వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు ,మేధావులు ,విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ ఇనుగుర్తి మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి కదిరే ప్రభాకర్ లు పిలుపునిచ్చారు. శనివారం రోజున మేచరాజు పల్లి ఉన్నత పాఠశాలలో మహాసభల కరపత్రాలను, పోస్టర్లను టిపిటిఎఫ్ ఇనుగుర్తి మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి కదిరే ప్రభాకర్ లు ఉపాధ్యాయులతో యుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ అంతరాలు లేని విద్య -ప్రజల హక్కు -ప్రభుత్వ బాధ్యత అనే అంశం ఎజెండాగా సాగే ఈ మహాసభలలో మంత్రులు, రాజకీయ నాయకులు సంఘ నాయకులు, మేధావులు పాల్గొని విశ్లేషణ పూర్వక ప్రసంగాన్ని కొనసాగిస్తారుకావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.సంఘం బలంగా ఉంటేనే ప్రభుత్వాలు గుర్తిస్తాయని అప్పుడు మాత్రమే సంఘం చేసే ప్రాతినిధ్యాలకు స్పందించి సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేస్తాయనే విషయాన్ని మరువరాదన్నారు.12వ తేదీన హాజరయ్యే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం ఉందనే విషయం అందరూ గమనించాలన్నారు . ఈ కార్యక్రమంలో రాజేందర్, సతీష్ ,సారంగపాణి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# యువ జ్యోతి యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి యువ జ్యోతి యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలం లోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన మాదాసిఎల్ల స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి యువ జ్యోతి యూత్ ఆధ్వర్యంలో 1 క్వింటా బియ్యంతో పాటు రూ.1800 ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గద్దల ప్రశాంత్, ఉపాధ్యక్షులు మాదాసి దేవేందర్, ప్రచార కార్యదర్శి మహమ్మద్ ఫెరోజ్, గౌరవ అధ్యక్షులు రాజు, సలహాదారుడు జున్ను రమేష్, ముఖ్య సలహాదారుడు గుర్రం స్వామి, కార్యదర్శి వేల్పుల శ్రీకాంత్, యూత్ సభ్యులు సుంకరి సురేష్, సుంకరి కార్తీక్, సుంకరి రాజు, మాదాసి రాజేందర్, మాదాసి సునీల్, పరికి నవీన్, రాజశేఖర్, చెరుపెల్లి అభిషేక్, కొయ్యల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో, సిల్వర్ మెడల్ సాధించిన సంజన



ఏటూరునాగారం, ఫిబ్రవరి 10,( మేజర్ న్యూస్ సూర్య): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లోని జయశంకర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన, తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ సబ్ జూనియర్ పోటీలలో, ఏటూర్ నాగా రం గ్రామ కేంద్రానికి చెందిన పి. సంజన సిల్వర్ మెడల్ , జ్యోతి బ్రాంచ్ మెడల్ గెలుపొందారని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.

# పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం

### బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ తరుణ్ నాయక్



కేసముద్రం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశ మాజీ దివంగత ప్రధానమంత్రి, తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిధుడు పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురష్కారం భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల కేసముద్రం మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వాంకుడొత్ తరుణ్ నాయక్ సోమవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వంకు,పీఎం నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వంలో పీవీ శతజయంతి కార్యక్రమా లను ఎంతో ఘనంగా నిర్వహించి,పీవీకి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభత్వానికి విజ్ఞప్తి చేసిందని గుర్తు చేశారు. పీవీ నరసింహారావు కు ఈ పురస్కారం దక్కడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా తరుణ్ అభివర్ణించారు. పీవీ కూతురు వాణీదేవికి ఎమ్మెల్సీ గా అవకాశం ఇచ్చి కేసిఆర్ ప్రభుత్వం పీవీని గౌరవించిందని ఆయన అన్నారు.

# రెజ్లింగ్ ఛాంపియన్ షిప్‌లో భూపాలపల్లి జిల్లా విద్యార్థుల ప్రతిభ




భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య:రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ లో భూపాలపల్లి జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల 8న హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ లో భూపాలపల్లి జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో బాలికల 58 కేజీ విభాగంలో కృతికకు ద్వితీయ బహుమతి 39 కేజీ నిహారికకు తృతీయ బహుమతి. 62 విభాగంలో అన్విత తృతీయ బహుమతి .బాలురు 85 విభాగంలో పార్థసారథి . ద్వితీయ బహుమతి సాధించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను భూపాలపల్లి జిల్లా రెస్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొటం రవి పటేల్ అభినందించారు.

ఈ కార్యాక్రమంలో భూపాలపల్లి జిల్లా రెస్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ పనికల రాజేందర్, మామిడి శ్రీధర్ పటేల్ .తెలంగా ణ రాష్ట్రసెక్రటరీ కరీం . ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరీ యాదగిరి సుధాకర్, హన్మకొండ జిల్లా క్రీడాధికారి అశోక్ నాయక్ సతీష్, పాల్గొన్నారు.

## తెలంగాణ ముద్దుబిడ్డ , తొలి తెలుగు ప్రధాని

### పీవీ నరసింహారావు కు భారత రత్న ప్రకటించడం హర్షణీయం

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 10,: తెలంగాణ ముద్దు బిడ్డ , బహుభాషాకోవిదుడు, తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావుకుభారతరత్న ప్రకటించడం పట్ల భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హైదరాబాద్ సంస్థానం లో స్వాతంత్ర్య పోరాటంలో వారు నిర్వహించిన పాత్ర మరువరానిది. ఉమ్మడిరాష్ట్ర ముఖ్యమంత్రిగా భూ సంస్కరణల చట్టాన్ని తెచ్చి భూస్వాముల కన్నెర్రకు గురైన ,లక్షలాది ఎకరాల భూస్వాముల మిగులుభూములు పేదలకు పంపిణీ చేయటంతోపాటు, 1000 ఎకరాల తమ సొంత భూములను పేదలకు పంచి ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. తొలి తెలుగు ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశ ప్రతిష్టను ఇనుమడింపచేశారుప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యసేవలు అందించాలని, ఆనందమయమైనవ్యవస్థను ఆయన ఆకాంక్షించారని నేటి పాలకులు వారిని ఆదర్శంగా తీసుకుని పాలన కొనసాగించాలన్నారు.

### స్వామినాథన్‌కు భారతరత్న

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు భారత రత్న ప్రకటించడం పట్ల వెంకట్రాములు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యవసాయ రంగంలో హరిత విప్లవానికి బాటలు వేసి, నూతన వంగ డాలు సృష్టితో ఆహార ధాన్యాల కొరతను అధిగమించేలా వారు చేసిన కృషి స్లాగణీయం. కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించి చేతులు దులుపుకుంటే సరిపోదని స్వామినాథన్ కమిషన్ చేసిన ముఖ్యమైన సిఫారసులలో ఒకటైన రైతు పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చుకు 50% అదనంగా కలిపి మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేస్తే రైతులసమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు తగిన చర్యలు చేపట్టాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.



## విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

మహా ముత్తారం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం లో గంద్ర కిషన్ రావు అనె యువరైతు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.గ్రామస్థుల కథనం ప్రకారం మృతుడు తన వరిపొలానికి నీరు పెట్టుటకు వారి వ్యవసాయ బావిలోని మోటారు కు విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు వైరు తగిలి షాక్ కు గురై పొలంలోనే మృతోచెందినట్లు తెలిపారు. కల్లముందు తిరిగిన యువకుడు అకస్మాత్తుగా షాక్ కు గురై మృత్యువాత పడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.సంఘటన స్థలానికి చేరుకున్న మహాముత్తారం పోలీసులు కేసునమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## మహాలక్ష్మి స్కీంను పరిశీలించిన జెడ్పీ సిఈఓ రాంరెడ్డి



పర్వతగిరి, ఫిబ్రవరి 10, సూర్య న్యూస్: పర్వతగిరి మండంలోని వడ్ల కొండ గ్రామాల్లో మహాలక్ష్మి స్కీం సర్వేను శనివారం జెడ్పీ సీఈఓ రాంరెడ్డి పరిశీలించారు. గ్యాస్ సబ్సిడి కోసం దరఖాస్తు చేసిన వారి వివరాలతో పాటు గ్యాస్ కనెక్షన్ నెంబరు, గ్యాస్ కంపెనీ పేరు తదితర సమగ్ర వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం పర్వతగిరి శాఖ గ్రంథాలయాన్నిసందర్శించి జిపి కొత్త బిల్డింగ్ లోకి మార్చాలని ఎంపిడిఓ సంతోష్ కుమార్ కు సూచించారు. కార్యక్రమంలో ఏపిఓ సుశీల్ కుమార్, సెక్రెటరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించాలి : పద్మ యాదవ్



పర్వతగిరి , ఫిబ్రవరి 10, సూర్య న్యూస్ : క్రీడలను ప్రోత్సహిం చాలని వర్ధన్నపేట సినియర్ కాంగ్రెస్ నా యకురాలు తొర్రి పద్మ యాదవ్ అన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలో



నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన్నారు. కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పద్మ యాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ , ఎగ్జామ్ పేపర్లు పంపిణీ



పర్వతగిరి, ఫిబ్రవరి 10, సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగరి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను శనివారం జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి భాగ్యలక్ష్మి, ఏఎస్ డబ్ల్యూ ఓ వెంకట్ రెడ్డి లు సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్లు, మోడల్ పేపర్ల ను అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో వార్డెన్ రవికుమార్ తదతరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో,
# ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన




ఏటూరునాగారం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ సూర్య : మేడారం జాతర సందర్భంగా ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాల, గురించి ఏటూరు నాగారం హై స్కూల్లో విద్యార్థులకు శనివారం అవగాహన కలిగించడం జరిగింది. డాక్టర్ ఠాకూర్ రాతన్సింగ్ స్టేట్ క్యాట్కో వైస్ ప్రెసిడెంట్, విషదీక రించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్ సాంబశివరావు,స్టాఫ్ ఉపాధ్యాయుల తో పాటు 1000. విద్యార్థులు ర్యాలీ లో పాల్గొన్నారు.ఇంకా వీరితో చల్లగురుగుల మల్లయ్య, ములుగు ,వరంగల్ జిల్లాల ప్రెసిడెంట్, గిరిగాని సుదర్శనగౌడ్. బండ కాళిదాసు.

వరంగల్ కన్స్యూమర్ కౌన్సిల్ ఇంచార్జి. , ఓంకార్ , నాగేల్లి సారంగపాణి పాల్గొన్నారు.








## సమాచారం ఇవ్వకుండా ఇన్చార్జిగా మార్చారు

### ఎలాంటి సమాచారం లేకుండా ఇన్చార్జి డీలర్ ను తీసేసిన ఎమ్మార్వో

### పిఎసిఎస్ చైర్మన్ దికొండ వెంకన్న

ఇనుగుర్తి ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో ఎంపిటిసి పింగిలి రజిత-శ్రీ నివాస్, మాజీ సర్పంచ్ మామిడి శోభన్ ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ భగవాన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న మాట్లాడుతూ.. రేషన్ షాప్ నెంబర్ 21 గల డీలర్ మరణించినందున అప్పటి నుండి అట్టి షాపును మరొక డీలర్ అయినటువంటి బానోత్ రాజుకు 2015 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు ఇన్చార్జిగా ఉంటూ రేషన్ ఇవ్వడం జరుగుతుంది. కానీ ఇప్పుడు ఏ కారణం లేకుండా రాజుకి ఇచ్చిన ఇన్చార్జి డీలర్ ను తీసేసి, రేషన్ షాప్ నెంబర్ 21 ఇన్చార్జిని మరో డీలర్ భారతమ్మకు అప్పగించడం జరిగినది. కాని ఎమ్మార్వో తోట సూర్యనారాయణ డీలర్ రాజుకు ఎలాంటి సమాచారం లేకుండా మరో డీలర్ భారతమ్మ కు ఇన్చార్జిగా అప్పగించడం సరైన పద్ధతి కాదు. మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చినదో అర్థం కావడం లేదు. కావున డీలర్ భారతమ్మకు అప్పగించడం ఏమాత్రం సమంజసం కాదు. కావున డీలర్ రాజు ఇన్చార్జి నడుపుతున్న నాటి నుండి ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవు. కావున డీలర్ భారతమ్మ ఇన్చార్జిని వెంటనే ఉపసంహరించుకొని తిరిగి డీలర్ రాజుకు ఇన్చార్జ్ ఇవ్వగలరని లేని యెడల ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోగలమని కోరుతున్నారు. కార్యక్రమంలో ఆయ్యగారి పెల్లి ఎంపిటిసి మాలోత్ మంజుల మంగయ్య నాయక్, లాలు తండా మాజీ సర్పంచ్ బానోత్ రామన్న, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ సూర్య నాయక్, సంతోష్, గుగులోతు రాజు, సురేష్ రమేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన మండల అధ్యక్షులుగా భాస్కర్

టేకుమట్ల ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య : ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన మండల అధ్యక్షుడిగా సుంకరపల్లి భాస్కర్ ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా కత్తి సంపత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై టేకుమట్ల మండల నూతన అధ్యక్షుడిగా సుంకరపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పెంట రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులుగా జెక్కే రాజేందర్, కోశాధికారిగా సోమ రమేష్,గౌరవ అధ్యక్షులుగా గొల్లపల్లి రాజయ్య, సహాయ కార్యదర్శిగా ఎండి మక్బుల్, ముఖ్య సలహాదారులుగా సిరికొండ నరేంద్ర చారి, లను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సుంకరపల్లి భాస్కర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండల నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలని, అధిష్టానం పిలుపుమేరకు ఆర్ఎంపీ పిఎంపి వేల్ఫార్ అసోసియేషన్ సభ్యులకు ఎల్లవేళలా సహాయకారిగా ఉంటానని నూతన అధ్యక్షుడు సుంకరపల్లి భాస్కర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి అధికార బాలరాజ్, అధికార ప్రతినిధి చేవూరి రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి కోతుల రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి మ్యాదరి నరేష్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, దొడ్ల అశోక్,జిల్లా కార్యవర్గ సభ్యులు బోనాల సతీష్, మాజీ మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్, టేకుమట్ల మండల ప్రాథమిక వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





## మండల స్థాయి ప్రతిభ పోటీల్లో విజేతలు



చిట్యాల, ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నేషనల్ సైన్స్ డే సంబరాల సందర్భంగా, శనివారం మండల స్థాయి పోటీలను నిర్వహించారు. చిత్ర లేఖనం, వక్తృత్వం, పాటలు, కవితల విభాగాలలో పోటీలు జరిగాయి. స్థానిక హైస్కూల్ కు చెందిన స్వరూప పాటల విభాగం లో చిరంజీవి, కవితల విభాగంలో విష్ణువర్ధన్, చిత్రలేఖనంలో జడల్ పేట ఉన్నత పాఠశాలలకు చెందిన వైష్ణవి గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రతిభ పోటీల్లో గెలుపొందిన విజేతలను మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి బహుమతల ప్రదానం చేసి జిల్లా స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూకల్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ, హెచ్ఎం, శ్రీరాం రఘుపతి ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కల్పన, రహీం పాషా, బొమ్మ రాజమౌళి, లక్ష్మి, స్వాతి, అనురాధ, సదయ్య, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సొసైటీ చైర్మన్ సమ్మిరెడ్డి మృతి



గణపురం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మాజీ సొసైటీ అధ్యక్షులు రేగురి సమ్మిరెడ్డి శనివారం మృతి చెందారు. మండలంలోని బస్వరాజు పల్లి గ్రామానికి చెందిన ఆయన గతంలో కొద్ది కాలం పాటు ప్రతిఘటన నక్సల్స్ గ్రూపు లో చురుగ్గా పనిచేశారు. గణపురం సొసైటీ అధ్యక్షునిగా పనిచేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షునిగా కొనసాగారు. ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. సమ్మిరెడ్డి మృతి పట్ల వివిధ సంఘాలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

## అంగన్ వాడి బలోపేతానికి ఆరోగ్యలక్ష్మి కమిటీ లక్ష్యం



చిట్యాల, ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాలను బలోపేతం చేయడానికి ఆరోగ్యలక్ష్మి కమిటీలు ఉపయోగపడతాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద అన్నారు. శనివారం మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో అంగన్ వాడి నాలుగవ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జయప్రద మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రంలో జరుగు కార్యక్రమాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, విధులలో సహాయ సహకారాలు, పిల్లలందరినీ ప్రైవేటు స్కూల్కి వెళ్లకుండా అంగన్ వాడి కేంద్రాలకు పంపించడం పోషకాహార పంపిణీ చేయుటలో కీలక పాత్ర నిర్వహిస్తారని చెప్పారు. ఆడపిల్లల అక్రమ రవాణాను అరికట్టడంలో చదువు మానేసిన పిల్లలందరినీ తిరిగి స్కూల్లో చేర్పించడంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం బాలింతలకు, పిల్లలకు బాలామృతం కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘుపతి, స్థానిక ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్, దబ్బెట అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మధు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

**పరీక్షల సమయంలో విద్యార్థులకు మేలు..!**

**ఎంపీపీ, జడ్పీటీసీలతో కలిసి ప్రారంభించిన జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.మదార్**

పాలకుర్తి, పిబ్రవరి10 (మేజర్ న్యూస్ సూర్య ): జెడ్పి నిధుల నుండి జెడ్పి కోఆప్షన్ సభ్యులు మదార్ కు కేటాయించిన రూ. 3 లక్షల వ్యయంతో మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో ఐమాక్స్ లైట్లను జడ్ పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి.శ్రీనివాస్ రావు, ఎంపిపి నాగిరెడ్డి తో కలిసి జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి మధార్ ప్రారంభించారు.పరీక్షల సమయంలో ఈ ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని, ఈ లైట్లు స్టడీ అవర్స్ లో విద్యార్థులు చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయడం కూడా చాలా సంతోషం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుముల లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కమ్మగాని.పుష్పలీల,మాజీ సర్పంచ్ వీరమనేని.యాకాంతరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, బారాస మండల పార్టీ అధ్యక్షులు పసునూరి.నవీన్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మగాని.నాగన్న, బారాస పట్టణ అధ్యక్షులు కర్ణాకర్ సాంఘిక సంక్షేమ, కస్తూర్బా, గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మి నారాయణ, రమాదేవి, సొన్నాయిల.కృష్ణవేణి, బాల, కృష్ణవేణి, సృజన, సునీత తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్**

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ వారికి కౌన్సిలింగ్**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడపొద్దని జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో శనివారం అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ వారిని పిలిపించి డ్రంకన్ డ్రైవ్ పై అవగాహన కల్పించి, రోడ్డు, భద్రత చర్యల్లో భాగంగా ప్రమాదాల పై విపులీకరించి, ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను వివరిస్తూ తమపై ఆధారపడ్డ కుటుంబీకులకు జరిగే నష్టాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారితో పాటు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారితో మద్యం తాగి వాహనాలు నడపబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ రవీందర్, ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబనికి అండగా ఉంటా



వేలేరు. ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ మండల నాయకుడు లక్ష్మణ్ నాయక్ మాతృమూర్తి దశదిన కార్యక్రమానికి హాజరైన ఫటిపిసిసి ప్రధాన కార్యదర్శి మరియు స్టేషన్ ఘనాపూర్ ఇన్చార్జి శ్రీమతి సింగపురం ఇందిర తనయుడు ఇమాన్యుల్ రాజు పరామర్శించారు.మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తను కంటి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పరామర్శలో మండల ఇంచార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి యూత్ అధ్యక్షుడు సద్దాం ఉస్సేన్ మండల నాయకులు కూరపాటి రమేష్, కమ్మగోని ప్రభాకర్, ఎన్ఆర్ఐ దేవేందర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు బొందయ్య యాదవ్ కారం తిరుపతి రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జి సలీమ్ మాలిక్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన వడ్లమూడి

**పదవ తరగతి విద్యార్థుల అల్పాహారం కొరకు ఆర్థిక సాయం**

**రాబోయే పది పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభని కనపరచాలని విద్యార్థులను కోరిన,సురేష్ బాబు**

బయ్యారం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి పరిధిలోని జడ్పీఎస్ఎస్,ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కోసం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్చి నెల నుండి పదవ తరగతి ఆఖరి పరీక్షలు ఉన్నందున విద్యార్థినీ విద్యార్థులు ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు స్టడీ అవర్స్ లో చదువుకుంటున్న సమయంలో వారికి ఎటువంటి అల్పాహారం అందించలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు గడ్డం సురేష్ బాబుతో చెప్పడంతో వారు వెంటనే స్పందించి నెల రోజులు అల్పాహారం ఖర్చులకు 15 వేల రూపాయలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, ఎంపీటీసీ సనప సోమేశ్, మాజీ సర్పంచి పోలబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ సీతారామరెడ్డి, బొగ్గారపు నాగేశ్వరావు, వేంశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.